# రాజవైద్యుని ఎంపిక



వంగదేశపు రాజవైద్యుడు శ్రీకరుడు వార్ధక్యం కారణంగా పదవినుంచి విరమించుకుని విశ్రాంతి తీసుకోవాలని నిశ్చయించుకున్నాడు. అందుకు అంగీకరించిన మహారాజు, శ్రీకరుడు చేసిన విశిష్ట సేవలను దృష్టిలో వుంచుకుని ఆయనకు తగిన సన్మానంచేసి సాగనంపాలనుకున్నాడు. అయితే పదవీ విరమణ చేసేలోగా కొత్త రాజవైద్యుడిని ఎంపిక చేయాల్సిన బాధ్యతను మహారాజు శ్రీకరుడికే అప్పగించాడు.

రాజవైద్యుని పదవిని భర్తీచేయడంకోసం శ్రీకరుడు నిర్దేశించిన విధంగా, దేశ వ్యాప్తంగా తగిన అర్హతలు గల అభ్యర్థులకు కొన్ని పరీక్షలు నిర్వహించారు. వాటన్నింటిలోనూ మార్తాండుడు, గుణనిధి అనే ఇద్దరు మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. వైద్య శాస్త్రంలో వారి పరిజ్ఞానాన్ని మౌఖికంగా పరీక్షించి, ఇద్దరు సమ ఉజ్జీలని నిర్ధారించుకున్నాడు శ్రీకరుడు.

శ్రీకరుడు మర్నాడు వారిద్దరిని రాజసభకు పిలిపించి- 'మీకు మరో పరీక్ష పెడుతున్నాను. మీకు నేనొక సంస్కృత గ్రంథాన్ని చెరో ప్రతి ఇస్తాను. ఆ గ్రంథంలో వైద్య రంగానికి చెందిన శ్లోకాలు వెయ్యికిపైగా వున్నాయి.

కొల్లూరి సోమశంకర్

మీరా గ్రంథాన్ని చదివి, దాన్ని వ్యవహార భాషలోకి అనువదించాలి. ఈ పని పూర్తి చేయడానికి మీకు గడువు పది రోజులు మాత్రమే. మీకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు రాజోద్యోగులు చేస్తారు. ఇక మీరు మీ ప్రయత్నాలను ప్రారంభించండి' అని ఆదేశించాడు. సభ ముగిసిన తర్వాత, ఇద్దరు మెరికల్లాంటి గూఢచారులను రప్పించి, అభ్యర్థులిద్దరినీ అనుక్షణం గమనించవలసిందిగా ఆజ్ఞాపించాడు.

సంస్కృతంలో బాగా పాండిత్యం వున్న మార్తాండుడు తాను ఈ పోటీలో నెగ్గినట్లేనని భావించాడు. తనకున్న సంస్కృత పరిజ్ఞానానికి, ఆ గ్రంథాన్ని ఒకే ఒక రోజులో అనువదించగలనని అనుకున్నాడు. హుషారుగా తన బసకువచ్చి ఆ గ్రంథాన్ని ఒక మూల పడేశాడు. ఆ రోజునుంచి తొమ్మిది రోజులపాటు రాజధాని నగరంలో జరిగే వివిధ సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలను, కుస్తీ పోటీలను తిలకించసాగాడు. రాజోద్యోగులు తగిన ఏర్పాట్లు చేయడంతో, అతనికి ఎక్కడా ఏ విధమైన ఇబ్బంది ఎదురు కాలేదు. ఆఖరి రోజున దాదాపు పది గంటల పాటు ఏకబిగిన కూర్చుని ఆ గ్రంథాన్ని తర్జుమా చేశాడు.

సంస్కృతంలో పెద్దగా పరిజ్ఞానం లేని గుణనిధి దిగులు చెందలేదు. నగరంలో పేరు మోసిన సంస్కృత పండితులను కలుసుకుని వారి ద్వారా క్లిష్టమైన శ్లోకాల అర్థాలు తెలుసుకున్నాడు. రోజూ ఉదయం పూట మూడు నాలుగు గంటలపాటు కూర్చుని విడతలు విడతలుగా ఆ గ్రంథాన్ని అనువదించసా

## చరిత్రలో జరిగిన ముఖ్య యుద్ధాలు - వివరాలు

- చంనార్ యుద్ధం (1532) - హుమాయున్, షేర్షాల మధ్య
- మేవాడ్ యుద్ధం (1567-68) - అక్బర్, రాజా జయమల్‌కి మధ్య
- రణతంబోర్ యుద్ధం (1568-1569) - అక్బర్, సూర్జన్ రాయిలకి మధ్య
- హల్దిఘాట్ యుద్ధం (1576) - అక్బర్ రాణా ప్రతాప్ సింగ్‌లకి మధ్య
- ప్లాసీ యుద్ధం (1557) - సిరాజ్ ఉద్దౌలా, రాబర్ట్ క్లైవులకి మధ్య
- బాక్సర్ యుద్ధం (1764) - మీర్ ఖాసిం, ఆంగ్లేయుడి మధ్య
- బొబ్బిలి యుద్ధం (1757) - విజయరామరాజు, బొబ్బిలి రాజుకి మధ్య
- మొదటి కర్ణాటక యుద్ధం (1744-48) - డూప్లే, ఆర్కాటు సేనలకి మధ్య
- రెండవ కర్ణాటక యుద్ధం (1749-54) - డూప్లే, అన్వరుద్దీన్‌కి మధ్య
- మూడవ కర్ణాటక యుద్ధం (1756-63) - ఫ్రెంచి సైన్యానికి, ఆంగ్లేయులకి మధ్య జరిగింది.

-పి.వి. లక్ష్మీసుజాత

గాడు. ఆ గ్రంథాన్ని తర్జుమా చేయడానికి గుణనిధికి ఎనిమిది రోజులు పట్టింది. అతను ప్రతిరోజు మధ్యాహ్నంనుంచి రాత్రివరకు రాజధాని చుట్టుపక్కల గ్రామాలను సందర్శించే వాడు.

నిర్ణీత గడువు ముగిసిన తర్వాత శ్రీకరుడు మహారాజును, మంత్రిని, సంస్కృత పండితులను, ఇతర పెద్దలను పిలిపించి సభ ఏర్పాటు చేశాడు. మార్తాండుడు, గుణనిధి తమతమ అనువాదాలతో సభకు హాజరయ్యారు. వారి అనువాదాలను పరిశీలించిన సంస్కృత పండితులు అవి రెండూ దోష రహితాలని ప్రకటించారు. ఆ గ్రంథాన్ని అనువదించడానికి ఎంత కాలం పట్టిందని మహారాజు అభ్యర్థులిద్దరిని అడిగాడు. 'ఒకే ఒక్క రోజు' అని గర్వంగా మార్తాండుడు, 'ఎనిమిది రోజులు ప్రభూ' అని వినయంగా గుణనిధి బదులిచ్చారు.

అదే సమయంలో శ్రీకరుడు నియమించిన గూఢచారులు సభలో ప్రవేశించి తమ నివేదికలను శ్రీకరుడికి అందజేశారు. వాటిని పూర్తిగా చదివిన శ్రీకరుడు వాటిని మహారాజుకు అందజేస్తూ, గుణనిధిని కొత్త రాజవైద్యుడిగా నియమించవలసిందిగా కోరాడు. రెండు నివేదికలను పరిశీలించిన మహారాజు, శ్రీకరుడి నిర్ణయంతో ఏకీభవిస్తూ, గుణనిధిని కొత్త రాజవైద్యునిగా నియమించాడు. అనంతరం నిండు సభలో శ్రీకరుడిని ఘనంగా సత్కరించాడు.

ఆనాటి సభ ముగిసిన తర్వాత, రాజమందిరంలో పదేళ్ళ యువరాజు తన తండ్రితో 'నాన్నగారు! నేడు జరిగిన రాజవైద్యుని ఎంపిక ఆశ్చర్యకరంగా వున్నది. ఇద్దరి అనువాదాలు దోష రహితమైనప్పుడు, తక్కువ సమయంలో తర్జుమా చేసిన మార్తాండుడు ఈ పద వికి అర్హుడు కదా' అని ప్రశ్నించాడు.

బదులుగా మహారాజు 'నాయనా! అభ్యర్థులలో పరీక్షించినది వారి కర్తవ్య దీక్షను! వారి సంస్కృత పరిజ్ఞానాన్ని కాదు. వారి అనువాద శైలిని అంతకంటే కాదు. మన వేగులు అందించిన సమాచారం ప్రకారం మార్తాండుడు మొదటి తొమ్మిది రోజులు కాలయాపన చేసి, ఆఖరి రోజున గ్రంథాన్ని అనువదించాడు. లభించిన అధికారాన్ని విలాసాలకు వినియోగించాడు. పైగా ఆ గ్రంథంలోని శ్లోకాలలోని వైద్య మెలకువలను పరీక్షించి నిర్ధారించు కోలేదు. ఇక గుణనిధి రోజుకు మూడు నాలుగు గంటలపాటే ఆ గ్రంథాన్ని అనువదించాడు. మిగిలిన సమయంలో రాజధాని చుట్టుపక్కల గ్రామాలకు వెళ్ళి అక్కడి రోగులకు తాను అనువదించిన గ్రంథంలోని శ్లోకాలలోని వైద్య మెలకువలను ఉపయోగించి తగిన చికిత్స చేశాడు. ఈ విధంగా ఆయా వైద్య మెలకువల ప్రామాణికతను ధృవపరుచుకున్నాడు. నిపుణుడైన వైద్యుడికి వుండాల్సిన లక్షణమిదే! కాబట్టి గుణనిధి రాజ వైద్యుడిగా ఎంపికయ్యాడు' అంటూ సందేహ నివృత్తి చేశాడు.